అయోమయం.. గందరగోళం..

సైదాబాద్ మాదవనగర్ కాలనీలో దరఖాస్తులను అందజేస్తున్న మలక్‌పేట ఎమ్మెల్యే బలాల

ఎల్‌సీహెచ్ కాలనీలో దరఖాస్తులను అందజేస్తున్న సైదాబాద్ కార్పొరేటర్ అరుణ, శ్రీధర్ తదితరులు

- ప్రజాపాలనలో దరఖాస్తుల కొరత
- ఏర్పాట్లు సరిగా లేక కౌంటర్ల వద్ద జనం గగ్గోలు
- రేషన్ కార్డుల కోసం ఎక్కువ దరఖాస్తులు..
- ప్రజాపాలనలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

మణికొండ/బండ్లగూడ/చాదర్‌ఘాట్/అత్తాపూర్/వ్యవసాయ యూనివర్సిటీ/సైదాబాద్, డిసెంబర్ 28: తెలంగాణ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన' ఆరు గ్యారెంటీల అమలు కార్యక్రమం మొదటి రోజు ప్రజల ఆగ్రహానికి గురైంది. రాజేంద్రనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా పలుచోట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. మణికొండ, నార్సింగి, శంషాబాద్, అత్తాపూర్, హైదర్‌గూడ, బండ్లగూడ, పలు ప్రాంతాల్లో గురువారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో చాలాచోట్ల ఏర్పాట్లు సక్రమంగా లేకపోవడంతో ప్రజలు నిరుత్సాహానికి గురయ్యారు. కొన్నిచోట్ల దరఖాస్తు ఫారాలులేక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు చోట్ల సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో తమ దరఖాస్తులు ఎవరికి ఇవ్వాలో తెలియక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తు చేసుకోమని సర్కారు సూచించినా స్వీకరించేందుకు అధికారులు లేరని వారు వాపోయారు.

❖శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల, తొండుపల్లి తదితర ప్రాంతాల్లో రైతు భరోసా కాలంపై ప్రజలు అయోమయానికి గురయ్యారు. రైతు, కౌలు రైతు కాలం ఉండడంతో తమ భూమి హక్కుదారుగా ఉంటూ కౌలు రైతుకు ఏ విధంగా తమ పాస్ పుస్తకం వివరాలు ఇవ్వాలని అధికారులను ప్రశ్నించగా.. వారు సమాధానం ఇవ్వలేకపోయారని రైతులు తెలిపారు.

❖రాజేంద్రనగర్ పట్టణ పరిధిలోని అత్తాపూర్, హైదర్‌గూడ తదదితర ప్రాంతాల్లో భూమి ఉన్న మండలంలో దరఖాస్తు చేసుకోవాలా? స్థానికంగానే దరఖాస్తు చేసుకోవాలా? అని ప్రశ్నించడంతో అధికారులు సమాధానాలు ఇవ్వకపోవడంతో దరఖాస్తుదారులు దరఖాస్తు చేయకుండానే వెళ్లిపోయారు. రేషన్‌కార్డులు లేక అధిక శాతం దరఖాస్తులు చేసుకోగా.. రైతుభరోసా పథకం దరఖాస్తు విషయంలో స్పష్టత రాకపోవడంతో ప్రజలు వెనుదిరిగారు. .

బండ్లగూడలో..

బండ్లగూడ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజాపాలనలో భాగంగా 22 డివిజన్లలో మొత్తం 53 కేంద్రాలను ఏర్పాటు చేశారు. దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైన గంట తర్వాత దరఖాస్తు ఫారాలు అయిపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. అధికారులు జిరాక్స్ సెంటర్ వద్దకు వెళ్లి దరఖాస్తులు తెచ్చుకోవాలని ఉచిత సలహాలు కూడ ఇచ్చారు.

చాదర్‌ఘాట్‌లో...

చాదర్‌ఘాట్: డివిజన్‌ల వారీగా ఏర్పాటు చేసిన నాలుగేసి సెంటర్‌లలో జిరాక్స్ దరఖాస్తులు స్వీకరించేందుకు తిరస్కరించడంతో స్థానికులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.

పాతబస్తీలో ఉర్దూ దరఖాస్తుల కొరత..

పాతబస్తీలో ఉర్దూలో దరఖాస్తుల బదులు తెలుగు ఫారాలు పంపిణీ జరగడంతో వాటిని పూర్తి చేసేందుకు స్థానికులు ఇబ్బందులుపడ్డారు. అదే విధంగా ఇంగ్లిష్‌లో దరఖాస్తులు స్వీకరించబడవని ప్రభుత్వం నుంచి అలాంటి ఫార్మాట్‌తో దరఖాస్తులు ముద్రించలేదని మలక్‌పేట సర్కిల్ స్పెషల్ ఆఫీసర్ వి.కృష్ణ తెలిపారు. మలక్‌పేట సర్కిల్ మొత్తానికి కేవలం 15,000 దరఖాస్తులు ప్రభుత్వం నుంచి సరఫరా కావడంతో వాటిని సెంటర్‌ల వారీగా ఇన్‌చార్జిల వద్ద ఉంచారు. సెంటర్‌లు ప్రారంభమైన స్వల్ప వ్యవధిలోనే స్థానికులకు పంపిణీ చేయడంతో తీవ్ర కొరత ఏర్పడింది. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని జిరాక్స్ కాపీ దరఖాస్తులను సెంటర్‌లకు పంపిణీ చేయడంతో సమస్య సమిసిపోయింది.

అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

అభయహస్తంలోని మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత, గ్యాసిలిండర్ గ్యారంటీలకు అర్హులైన వారందరు దరఖాస్తు చేసుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. ఛావునీ డివిజన్‌లోని గుడ్డి బౌలీ, షా కాలనీ కమ్యూనిటీ హాల్‌లో, ఆజంపురా డివిజన్‌లోని కాలాడేరా, షోహెబ్ లైబ్రరీ కమ్యూనిటీ హాల్‌లో సెంటర్‌లను ఎమ్మెల్యే పరిశీలించారు. అదేవిధంగా మలక్‌పేట సర్కిల్ ప్రజాపాలను స్పెషల్ ఆఫీసర్ కృష్ణ వివిధ సెంటర్‌లను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. జిరాక్స్ కాపీ దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు.

అత్తాపూర్‌లో..

అత్తాపూర్ : అత్తాపూర్ డివిజన్ పరిధిలోని అత్తాపూర్, హైదర్‌గూడ, పాండురంగానగర్‌లలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలే ఇంటర్నెట్, మీసేవలకు వెళ్లి దరఖాస్తులను కొనుగోలు చేసుకొని వచ్చిన పరిస్థితి కనిపించింది. డివిజన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్‌ల కోసం చాలా వరకు దరఖాస్తులు అధికం చేసుకున్నారు.

వ్యవసాయ యూనివర్సిటీలో..

వ్యవసాయ యూనివర్సిటీ : రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శాస్త్రీపురం, సులేమాన్‌నగర్ డివిజన్‌లలో అధికంగా ముస్లింలు ఉండటంతోపాటు ఎక్కడా కాంగ్రెస్ నేతలు కనిపించలేదు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే స్థానిక బీఆర్ఎస్ నాయకులు శాస్త్రీపురం డివిజన్ నాయకులు ఎండీ.ముఖ్రమ్ ఖాన్, సులేమాన్‌నగర్ డివిజన్ నాయకులు షేక్ నయ్యూమోద్దిన్ ఆధ్వర్యంలో పత్రాలను సామాన్యులకు అందజేశారు.

మణికొండలో...

మణికొండ:గండిపేట మండల పరిధిలోని మణికొండ, నార్సింగి మున్సిపాలిటీలలో ఆరు గ్యారెంటీల ధరఖాస్తు సేకరణ ఆయా వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. మణికొండ మున్సిపల్ పరిధిలోని చిత్రపురి కాలనీలో కౌన్సిలర్లు ఐమాంజలి, వసంత్ చౌహాన్, పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద కౌన్సిలర్లు రామకృష్ణారెడ్డి, కావ్యశ్రీరాములు, శైలజ, మీనా ముత్యాలు, లక్ష్మీనారాయణ తదితరులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందించారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని గౌలిదొడ్డి, వట్టినాగులపల్లి గ్రామాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రేఖయాదగిరి, యాదమ్మ, మాజీ ఎంపీటీసీ నగేశ్‌యాదవ్, ఖానాపూర్‌లో కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి, గండిపేట్‌లో కౌన్సిలర్లు, కోకాపేట్‌లో కౌన్సిలర్లు, నార్సింగిలో వైస్ చైర్మన్ వెంకటేశ్, కౌన్సిలర్లు అరుణజ్యోతి, పత్తి ప్రవీణ్, పత్తి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్, మంచిరేవులలో కౌన్సిలర్లు పాల్గొని లబ్ధిదారులతో దరఖాస్తులను తీసుకున్నారు.

❖మణికొండలో రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కస్తూరి నరేందర్ పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఫల్గుణ్‌కుమార్, డీఈ అరుణజ్యోతి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

సైదాబాద్‌లో..

సైదాబాద్: మలక్‌పేట, యాకుత్‌పురా నియోజకవర్గాల్లో ప్రజా పాలన ఐదు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ గురువారం సజావుగా కొనసాగింది. కౌంటర్ల వద్దకు ప్రజలు భారీగా తరలిరావటంతో చాలా కౌంటర్ల వద్ద గంటలోపే దరఖాస్తుల కొరత ఏర్పడింది. తమకు దరఖాస్తు ఫారాలు ఇవ్వాలని ప్రజలు అధికారులను, సిబ్బందిని నిలదీశారు. అధికారులు జిరాక్స్ తీసిన దరఖాస్తులను ఇవ్వడంతో ఆగ్రహించిన ప్రజలు వాటిని చింపివేసి, తమకు ఒరిజినల్ దరఖాస్తులనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌంటర్ల వద్ద ప్రజలకు ఇబ్బందులు లేకుండా టెంట్లు, బారీకేడ్లు, వాటర్ క్యాన్లను ఏర్పాటు చేశారు.

ప్రజలందరూ దరఖాస్తు చేసుకోవాలి : ఎమ్మెల్యేలు

ప్రభుత్వం ప్రకటించిన అభయ హస్తం ప్రజా పాలన ఐదు గ్యారెంటీలకు అర్హులైన ప్రజలందరూ దరఖాస్తు చేసుకోవాలని మలక్‌పేట, యాకుత్‌పురా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు బలాల, జాఫర్ హుస్సేన్ మేరాజ్ ప్రజలకు సూచించారు. నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేసిన పలు కేంద్రాలను వారు జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి దరఖాస్తు స్వీకరణ కౌంటర్లను పరిశీలించారు. తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ భాషల్లో దరఖాస్తులను అందుబాటులో పెట్టాలని అధికారులను కోరారు. ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సుబ్రమణ్యంనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో దరఖాస్తులను డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత స్థానికులు అందజేశారు. ఖాజాబాగ్, సింగరేణికాలనీలకు చెందిన ప్రజలకు ప్రజా పాలన దరఖాస్తులను టీపీసీసీ కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ ప్రజలకు అందజేశారు.

యోగాతో మానసిక ప్రశాంతత

విద్యార్థుల యోగాసనాలను తిలకిస్తున్న డా.ప్రశాంత్ తదితరులు

వ్యవసాయ యూనివర్సిటీ, డిసెంబర్ 28 : యోగా మానసిక ప్రశాంతతను ఇస్తుందని, ప్రస్తుత బిజీలైఫ్‌లో ఎంతో అవసరమని కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డా. ప్రశాంత్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ కళాశాలలో ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో యోగా వెల్నెస్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. మన దేశంలో పుట్టిన యోగా ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనివార్యమైందన్నారు. యోగాను దిన చర్యలో భాగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్నో అనారోగ్యాలను దూరం చేస్తుందన్నారు. పరీక్షల్లో ఏకాగ్రత వల్ల చదివిన చదువు మంచి ఫలితాలను తెచ్చిపెడుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సంతోషిని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓఎస్ఏ డా. సాయికృష్ణ నిఖిల్, అశ్విన్‌కుమార్, డా. శ్రీనివాసులు, శ్రీరాములు, శ్రీధర్ రెడ్డి, శ్రీనాథ్, రజిత, సోమిరెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు.

రైతులకు రుణాలు ఇచ్చి ఆదుకోవడానికి కృషి

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ దవణాకర్ గౌడ్ తదితరులు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 28 : రైతులకు రుణాలు ఇచ్చి ఆదుకోవడానికి కృషి చేస్తున్నట్లు చిన్నగోల్కొండ సహకార సంఘం చైర్మన్ దవణాకర్ గౌడ్ తెలిపారు. గురువారం శంషాబాద్ మండలంలోని చిన్నగోల్కొండ గ్రామంలోని సహకార సంఘంలో పాలకవర్గం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు రుణాలు ఇచ్చి ఆదుకోవడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. రూ.60 లక్షల దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడానికి పాలకవర్గం తీర్మానం చేసినట్లు తెలిపారు. రూ.1.35వేల చిన్నకారు రైతులకు రుణాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. కొత్తగా 28 మంది సభ్యులను చేర్చుకున్నట్లు తెలిపారు. అనంతరం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు దేవేందర్‌రెడ్డి, మోహన్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, విజయలక్ష్మి, సురేశ్‌లతోపాటు ఈసీవో యాదయ్య పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మాదన్నపేట, డిసెంబర్ 28 : మాదన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృతదేహం లభించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మాదన్నపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉప్పర్‌బస్తీ దగ్గర ఓ వృద్ధుడు(50) పడిపోయి ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు వృద్ధుడిని పరిశీలించి మృతచెందినట్లు ధ్రువీకరించారు. మృతుడి వివరాలు తెలియకపోవడంతో గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేసుకొని ఉస్మానియా దవాఖానలో మార్చురీకి తరలించాచారు. వృద్ధుడి వివరాలు తెలిస్తే పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 28: ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడిపోవడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శ్రీధర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కోడంగల్‌లోని నాగారం గ్రామానికి చెందిన రాజు(35) అతడి భార్య సంధ్య, పిల్లలతో కలిసి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీపట్నంలోని బంధువులు ఇంటికి వచ్చాడు. తిరిగి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళ్తుండగా గురువారం శంషాబాద్ మండలంలోని పాలమాకుల గ్రామ సమీపంలోకి రాగానే ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంతో తీవ్ర గాయాలైన రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య, పిల్లలకు గాయాలు కావడంతో శంషాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి

విశేష స్పందన

సైదాబాద్, డిసెంబర్ 28 : సైదాబాద్ లక్ష్మీనగర్ సాయిబాబా దేవాలయంలో వాసన్ ఐకేర్ దవాఖాన వైద్య బృందం గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి వైద్య శిబిరాన్ని సాయిబాబా ఆలయ కమిటీ ట్రస్ట్ మెంబర్ నేరెళ్ల ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. స్థానికంగా నివసించే వివిధ కాలనీవాలకు చెందిన కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకొని ఉచితంగా కంటి అద్దాలను, మందులను పొందారు. వాసన్ ఐకేర్ దవాఖాన జీఎం మహేశ్వర్, అసిస్టెంట్ మేనేజర్ మహేశ్వరి, వైద్య సిబ్బంది, సాయిబాబా దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
O.S.No. 387 OF 2023

BETWEEN:
PULLAIAHGARI BHAGYAMMA
...PETITIONER / PLAINTIFF
AND
KAMALAPALLY KRISHNA REDDY And others
...RESPONDENTS / DEFENDANTS

To
1. Kamalapally Krishna Reddy, S/o. Late Venkat Swamy Reddy, Aged about 56 years, Occ: Agriculture.
2. Kamalapally Prabhakar Reddy, S/o. Late Venkat Swamy Reddy, Aged about 46 years, Occ: Agriculture
3. K.Vedanth Reddy, S/o. Late Janga Reddy, Aged about 51 years, Occ: Agriculture.
4. K.Sudhakar Reddy, S/o. Late K.Prathap Reddy, Aged about 53 years, Occ: Agriculture.
5. K.Malla Reddy, S/o. Late K.Prathap Reddy, Aged about 44 years, Occ: Agriculture.

Nos. 1 to 5 are R/o. H.No. 2-92, Near Gram Panchaayath, Kismathpur Village, Rajendranagar Mandal, Ranga Reddy District.
(You are the Defendant Nos.1 to 5)

Please take notice that the above named Plaintiffs filed the above suit for Partition and Separate Possession in respect of Suit Schedule Property i.e., Land admeasuring Ac. 8.33 Gts. out of Ac. 26.06 Gts. in Sy.No. 29/1, situated at Bandlaguda Jagir Village, Rajendranagar Mandal, Ranga Reddy District against the Defendants which includes you. Along with the said suit the Petitioners / Plaintiffs had also filed and the matter is posted for your appearance and counter if any, hence you are hereby required to appear before this Court on 09-01-2024 at 10.30 a.m. either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits by setting you ex parte.

// By order of the Court //
K.KISHAN, Advocate
Flat No. 302-A, H.No. 8-7-89/283/1, Plot No. 53, Balaji Complex, Chaitnaya Nagar, Road No. 1, B.N.Reddy Nagar, Hyderabad - 500 079.
Phone: 9346965835.